జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం 22 జూన్ 2026 ◆ పేజీలు : 5





# బాలసదనంలో యోగ సంబరాలు ముఖ్య అతిథులుగా జడ్జిలు

- యోగ బాల్యం నుంచి అలవాటు చేసుకోవాలి
- ఏకాగ్రతకు యోగానే మార్గం- సీనియర్ సివిల్ జడ్జ్ వింధ్య నాయక్



**నారాయణపేట ప్రతినిధి జూన్ 21 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా బోరం బావి దగ్గర చిల్డ్రన్ హోమ్ లో ఆదివారం 12వ అంతర్జాతీయ

మిగతా 2 లో...




# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS





- ...యోగా వల్ల మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుంది.
- ...యోగ సాధనతో – వృత్తిలో వచ్చే ఒత్తిడిని తగ్గిస్తుంది
- ...కొండారెడ్డిపల్లి చెరువు వద్ద సిబ్బందితో కలిసి యోగా చేసిన జిల్లా ఎస్పీ

2 లో...

# జిల్లాలో నీట్-2026 పరీక్ష ప్రశాంతంగా ముగింపు



- 4,291 మందిలో 3,862 మంది హాజరు
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, జూన్ 21 (ప్రజాజ్యోతి బ్యూరో)** మహబూబ్‌నగర్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ యుజి–2026 పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. జిల్లాలోని 13 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు సజావుగా నిర్వహించబడినట్లు ఆమె పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణను కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్వయంగా పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలోని ఎన్‌టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల ప్రవేశ ప్రక్రియ, ద్విస్థాయి భద్రతా తనిఖీలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, బయోమెట్రిక్ ధృవీకరణ, తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. పరీక్ష సజావుగా జరిగేలా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయగా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టింది. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అన్ని శాఖలు సమన్వయంతో

మిగతా 2 లో...

# యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యం: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

- శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఉత్తమ మార్గమని పిలుపు




**జడ్చర్ల, జూన్ 21 (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా భారత దేశం ప్రపంచానికి అందించిన గొప్ప జీవన విధానమని అన్నారు. ప్రతి రోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని పేర్కొన్నారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో

మిగతా 2 లో...

# యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలి

- యోగాతో ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుంది
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రామాకాంత్



**నాగర్ కర్నూల్ : జూన్ 21 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర హైకోర్టు ఆదేశాను సారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ డి. మాకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21 రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. యోగా అనేది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని

మిగతా 2 లో...

## బాలసదనంలో యోగ సంబరాలు ముఖ్య అతిథులుగా జడ్జిలు




(మొదటి పేజీ తరువాయి...)

యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, కే.అవినాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జడ్జి వింధ్య నాయక్ గారు చిన్నారులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జడ్జి మేడమ్ మాట్లాడుతూ, యోగ అనేది క్రమశిక్షణను నేర్పుతుందినీ, ప్రతిరోజు కూడా యోగా, ప్రాణాయామం చేయడం వల్ల చదువు మీద ఏకాగ్రత పెరుగుతుందని, యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుంది. చిన్న వయసు నుండే యోగాను అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ఒత్తిడిని జయించి ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అని పిల్లలకు సూచించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ అవినాష్ మాట్లాడుతూ యోగా అనేది ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో భాగం కావాలి అని పేర్కొన్నారు. యోగా శిక్షకురాలు నర్మద చిన్నారులతో తాడాసనం, వృక్షాసనం, పద్మాసనం, భుజంగాసనం, శవాసనం వంటి సులభమైన ఆసనాలు వేయించారు. ప్రతి ఆసనం వల్ల కలిగే ప్రయోజనాలను పిల్లలకు వివరించారు." ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మిపతి గౌడ్, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ శివలీల, మరియు సిబ్బంది, 40 మంది చిన్నారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పిల్లలకు బిస్కెట్స్, పాలు పంపిణీ చేశారు.

## యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొని యోగా సాధన చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

పెంపొందించే ఒ ప్రాచీన భారతీయ కళ అని నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గి,ఏకాగ్రత పెరుగుతుందని,రోగనిరోధక శక్తి బలపడి, దీర్ఘకాలిక వ్యాధులు అదుపులో ఉంటాయని, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బు వంటి సమస్యలు రాకుండా యోగా ఎంతగానో సహాయపడుతుందన్నారు. యోగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకోవడం ప్రధాన ఉద్దేశం యోగాతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే అని వారు తెలిపారు. కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఏ.శ్రీదేవి,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శృతి దూత,సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీనిధి,బార్ అధ్యక్షుడు రవికాంత్ రావు,యోగా గురువు గోపాల్ రెడ్డి,సీనియర్,జూనియర్ న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లాలో నీట్–2026 పరీక్ష ప్రశాంతంగా ముగింపు

(మొదటి పేజీ తరువాయి...)

పనిచేశాయి. కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, నీట్ పరీక్ష నిర్వహణలో భాగస్వాములైన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల పరీక్ష విజయవంతంగా పూర్తయిందన్నారు. పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మొత్తం 4,291 మంది అభ్యర్థులు పరీక్షకు నమోదు చేసుకోగా, 3,862 మంది హాజరయ్యారు. 429 మంది గైర్హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. పరీక్ష నిర్వహణలో జిల్లా విద్యాశాఖ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం





**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS**

- ...యోగా వల్ల మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుంది.
- ...యోగ సాధనతో – వృత్తిలో వచ్చే ఒత్తిడిని తగ్గిస్తుంది
- ...కొండారెడ్డిపల్లి చెరువు వద్ద సిబ్బందితో కలిసి యోగా చేసిన జిల్లా ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి జూన్ 21 (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు సమీపంలో ప్రకృతి ఒడిలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగా సాధన నిర్వహించి యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో యోగా శిక్షకుడు కుమ్మరి నర్సింలు పోలీసు అధికారులు, సిబ్బందికి యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామ విధానాలను వివరించి ప్రదర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీతో పాటు అధికారులు, సిబ్బంది వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయామాలు నిర్వహించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు, పోలీసులకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. యోగా భారతదేశంలో పుట్టిన గొప్ప ఆధ్యాత్మిక, ఆరోగ్య సంపద అని, నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది యోగాను ఆచరిస్తూ ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవర్చుకుంటున్నారని పేర్కొన్నారు. యోగా అనేది వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ చేయగలిగే సమగ్ర ఆరోగ్య సాధన అని తెలిపారు. ప్రతి రోజూ యోగాసనాలు, ప్రాణాయామాలు చేయడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడంతో పాటు అనేక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని చెప్పారు. మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ముఖ్యంగా పోలీసు శాఖలో పనిచేసే సిబ్బంది రేయింబవళ్లు ప్రజల భద్రత కోసం విధులు నిర్వర్తిస్తూ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటారని, అలాంటి పరిస్థితుల్లో యోగా మరియు ధ్యానం ఎంతో ఉపశమనం కలిగిస్తాయని ఎస్పీ తెలిపారు. రోజూ కొంత సమయాన్ని యోగా సాధనకు కేటాయించడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్నికాపాడుకుంటూ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని సూచించారు. యోగాసనాలు, ప్రాణాయామాలు శరీరంలోని ప్రతి అవయవానికి మేలు చేయడమే కాకుండా మనసుకు ప్రశాంతతను అందిస్తాయని, గుండె ఆరోగ్యం మెరుగుపడటానికి కూడా యోగా ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఒక ఉత్తమమైన మార్గమని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఎన్.లింగయ్య, మహేష్, సీఐలు శివశంకర్, రామ్‌లాల్, భగవంత్ రెడ్డి, ఆర్ఐ విజయభాస్కర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, విక్రమ్, రమేష్, విజయ్ భాస్కర్, సునీత, శివశంకర్, శిరీష, పేట సర్కిల్ పోలీసు సిబ్బంది, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# స్కూల్ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను సీజ్ చేయాలి:పి డి ఎస్ యు,టి ఎన్ ఎస్ ఎఫ్,యు ఎఫ్ ఐ



**గద్వాల జూన్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్న స్కూల్ బస్సులు, వ్యాన్లు,ఇతర విద్యార్థుల రవాణా వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా అధికారికి పిడిఎస్యు,టి ఎన్ ఎస్ ఎఫ్,యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విద్యార్థుల భద్రత విషయంలో అనేక ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ గడువు ముగిసిన వాహ నాలు, ప ర్మిట్, బీమా, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాలు లేని వాహనాలు విద్యార్థుల రవాణాకు వినియోగిస్తున్నారని ఆరోపించారు.అలాగే ప్రైవేట్ (వైట్‌బోర్డ్) మరియు కాంట్రాక్ట్ క్యారేజ్ వాహనాలను అక్రమంగా స్కూల్ వాహనాలుగా ఉపయోగించడం,వాహనాల సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలించడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోందని పేర్కొన్నారు.అనేక వాహనాల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్,ఫైర్ ఎక్స్‌టింగ్విషర్,ఎమర్జెన్సీ డోర్,స్పీడ్ గవర్నర్ వంటి భద్రతా పరికరాలు లేకపోవడం ఆందోళనకరమని తెలిపారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం మహిళా అటెండర్ లేదా సహాయక సిబ్బంది లేకుండానే చిన్నారులను తరలిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని,కొంతమంది డ్రైవర్లకు చెల్లుబాటు అయ్యే లైసెన్స్,బ్యాడ్జ్ లేదా తగిన అనుభవం లేకపోయినా వాహనాలు నడుపుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా అనేక స్కూల్ వాహనాల్లో జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థ, సి సి టి వి కెమెరాలు లేకపోవడం వల్ల విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందన్నారు.వాహనాలపై తప్పనిసరిగా ఉండాల్సిన "స్కూల్ బస్" బోర్డులు,అత్యవసర ఫోన్ నంబర్లు,భద్రతా సూచనలు సక్రమంగా ప్రదర్శించడం లేదని పేర్కొన్నారు.జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేయాలని,నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు అన్ని స్కూల్ వాహనాలకు తప్పనిసరిగా ప్రత్యేక ఫిట్‌నెస్ తనిఖీలు నిర్వహించాలని కోరారు.విద్యార్థుల ప్రాణ భద్రతకు సంబంధించిన ఈ అంశాన్ని జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హాలింపాష,టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకుడు యు ఎన్ ఎఫ్ ఐ సుభాన్,నాయకులు రంగస్వామి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాల బిగింపు... పరిశీలించిన సర్పంచ్, జయమ్మ



**చిన్నంబావి,జూన్ 21 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ లో వీధి దీపాలను ఆదివారం బిగించారు. మొహరం పండుగ నేపథ్యంలో ఈ పనులను స్థానిక సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య పరిశీలించారు. 18 వాట్స్ దీపాలను విద్యుత్ స్తంభాలకు అమర్చారు. మిగతా వాడలలో త్వరలో వీధి దీపాలను బిగిస్తామని సర్పంచ్ జయమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాజీ ఎంపిటిసి చంద్ర య్య వార్డు సభ్యులు వాటర్ మాన్ ఎల్లయ్య, వంశి, శివకుమార్, కోటి, బక్కన్న, తదితరులు ఉన్నారు పాల్గొన్నారు.

## యోగతో ఆరోగ్యం - ఏకాగ్రత మానసిక ప్రశాంతత సాధ్యం



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని తూముకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యాశాఖ పిలుపుమేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు యోగ ప్రాముఖ్యత వివరించి గంట పాటు వివిధ యోగసనాలు చేయించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మురళి, క్రాంతి మాట్లాడుతూ యోగ వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు యోగ సాధన తో ఏకాగ్రత పెరగడం రక్తప్ర సరణ మెరుగుపడటం శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగుపడడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు ప్రతిరోజు వ్యాయామం యోగం అలవాటు చేసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పారిజాత, విద్యార్థులు పాల్గొని యోగాసనాలను నిర్వహించారు యోగ ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

## మానసిక ప్రశాంతతకు యోగా దివ్య ఔషధం

- కొప్పునూర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ

**చిన్నంబావి, జూన్ 21 (ప్రజాజ్యోతి)** మానసిక ప్రశాంతతకు యోగా దివ్య ఔషధమని కొప్పునూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం యోగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు మాట్లాడుతూ, యోగా భారతదేశానికి చెందిన ప్రాచీన సంప్రదాయమని, ఇది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్య వికాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. 2014లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితి వేదికగా యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పారని, అనంతరం అదే ఏడాది డిసెంబర్ 11న ఐక్యరాజ్యసమితి జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ నిర్ణయానికి ప్రపంచవ్యాప్తంగా 170కు పైగా దేశాలు మద్దతు తెలిపాయని వివరించారు.విద్యార్థులకు సూర్యనమస్కారాలతో పాటు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. తాడాసనం, కటిచక్రాసనం, భుజంగాసనం, పవనముక్తాసనం, వజ్రాసనం వంటి వివిధ యోగా ఆసనాలను నేర్పించి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. యోగా సాధన వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు జి. మధు, అనూష మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక వికాసానికి ఔషధంలాంటిదని పేర్కొన్నారు. యోగ సాధన సర్వాంగీణ వికాసానికి తోడ్పడటమే కాకుండా అనేక రోగాలను దూరం చేయగలదని చెప్పారు. ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన వరం యోగ అని కొనియాడారు. యోగాలో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి యోగా ఆసనాలు నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- ఒత్తిడి లేని జీవితానికి యోగానే మార్గం
- యోగాతోనే శరీరానికి వశ్యత
- యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యం






**నారాయణపేట ప్రతినిధి జూన్ 21 (ప్రజాజ్యోతి)** జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయశ్రీనివాసులు.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయస్థానం ఆవరణలో ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో యో గా భాగం కావాలని మహిళలు తప్పనిసరిగా యోగా సాధన చేయాలని సూచించారు. మహిళలకు శారీరక సమస్యలు ఎక్కువగా ఉంటాయి యోగ శరీరానికి మనసుకు శాంతిని కలిగిస్తుందని అయితే యోగాలో ఫలితాలు తొందరగా రావు ఇది కొంత దీర్ఘకాలిక ప్రక్రియ ఓపికతో సాధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయిని అన్నారు. యోగా చేయడం వల్ల రోగనిరోధక శక్తి, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకోవాలని, ఆరోగ్యం కోసం ప్రతిరోజూ యోగా చేయాలని పిలుపునిచ్చారు. నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించవచ్చని వివరించారు. ప్రతిరోజూ ఉదయం వేళ కొంత సమయం కేటాయించి యోగా చేయడం వలన వ్యాధులు దరిచేరకుండా ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. తదుపరి యోగా మాస్టర్ ప్రవీణ్ కుమార్ చేత యోగ భంగిమలలో బాలాసనం, భుజంగాసనం, ధనురాసనం, సేతు బంధాసనం మరియు శవాసనం పలు యోగాసనాలు ప్రదర్శించారు తదుపరి యోగ మాస్టర్ చూపించిన వివిధ భంగిమలను తెలిపినందుకు మాస్టర్ ని అభినందిస్తూ శాలువాతో సత్కారం చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనోజ్, జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్, న్యాయవాదులు, యోగా మాస్టర్ ప్రవీణ్ కుమార్, కోర్ట్ సిబ్బంది పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మనిషికి యోగాసనాలు తప్పనిసరి

- అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



**నాగర్‌కర్నూల్ జూన్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సమాజంలో ప్రతి మనిషికి యోగాసనాలు తప్పనిసరి అని వాకర్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని అదివారం అచ్చంపేటలోని ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ సాధకులు వేణుగోపాల్, పోల శ్రీనివాసులు సామూహిక యోగాసనాలు నిర్వహించి యోగా ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ చందునాయక్, రుప్లనాయక్, బషీర్, గుజ్జరి నరసింహ, గణపతి, రమేష్, ప్రకాష్, సాయిరాం, నిరంజన్, జైపాల్ రెడ్డి, డాక్టర్ లింగాచారి, మాధవాచారి, బసవయ్య, శ్రీనివాసచారి, పరమేశ్వర్, బిచ్చనాయక్, సత్యం, హుస్సేన్, శ్రీనివాస్, సుమిత్ర, కిషన్, లక్ష్మణ్, హనుమ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క పర్యటన వివరాలు



నాగర్ కర్నూల్ : జూన్ 21 (ప్రజా జ్యోతి)తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) నేడు (సోమవారం)నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో పర్యటిస్తారు.వివరాలు ఉదయం 10:00 గంటలకు సిర్సవాడ &మాదారం హైలెవేల్ బిడ్జ్ నిర్మాణానికి భూమి పూజలో పాల్గొని 11:00 గంటలకు కొల్లాపూర్ చౌరస్తా కలెక్టర్ కార్యాలయం ముందు నూతనంగా నిర్మించే భరోసా కేంద్రానికి,ఇందిరా మహిళ శక్తి భవనాలకు శంకుస్థాపనలు చెస్తారు.

## ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





నారాయణ పేట ప్రతినిధి జూన్ 21 ప్రజా జ్యోతి 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా SR గార్డెన్స్ లో ఆయుష్ శాఖ, నారాయణపేట జిల్లా, పతంజలి యోగ సమితి మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, యోగా సాధకులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యోగా ఆసనాలు, ప్రాణాయామాలను ప్రదర్శించి వాటి వల్ల కలిగే శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి వివరించారు.ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని, జీవనశైలి వ్యాధులను నివారించడంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పతంజలి యోగ సమితి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, పాల్గొన్న అధికారులు, సిబ్బంది మరియు ప్రజలకు ఆయుష్ శాఖ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



కొల్లాపూర్ జూన్ 21 ప్రజాజ్యోతి కొల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన కొల్లాపూర్ మండల విద్యాధికారి పి. ఇమ్మానుయేలు. ఆర్ ఐ డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రాముఖ్య త శరీరక ఆరోగ్యం మరియు మానసిక ప్రశాంతత అధ్యాత్మిక ఎదుగుదల పొందించదవడం జరుగుతుందని వివరించారు. భారతదేశ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితి యోగ యొక్క విశిష్టతను తెలియజేప్పడం ద్వారా జూన్ 21 న అంతర్జాతీయ యోగదినోత్సవం ప్రకటించిందని చెప్పడం జరిగింది .ఆధునిక జీవనశైలిలో ఎదురైవ వత్తిడిని ఆందోళనను తగ్గించి ఏకగ్రతను మెరుగుపరుస్తుందని విద్యార్థులకు తెలియజేప్పారు.

## వికసిత్ భారత్ సంకల్ప సమ్మేళన్ లో పాల్గొన్న తెలంగాణ బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు







నారాయణపేట ప్రతినిధి జూన్ 21 (ప్రజా జ్యోతి) మోదీ ప్రభుత్వానికి 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సమ్మేళన్ లో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు,హాజరైన ప్రజలకు శ్రీ రాంచందర్ రావు గారు శుభాకాంక్షలు తెలిపారు. గత 12 సంవత్సరాల్లో గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు సాధించిన విజయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.శ్రీ నరేంద్ర మోదీ గారు ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన ప్రధానమంత్రుల్లో అత్యధిక కాలం పదవిలో కొనసాగిన నాయకుడిగా నిలిచారని పేర్కొన్నారు. జవహర్ లాల్ నెహ్రూ రికార్డును మోదీ గారు అధిగమించారని అన్నారు.నెహ్రూ గారి తొలి పదవీకాలానికి ప్రత్యక్ష ప్రజా మద్దతుతో కూడిన ఎన్నికల జనామోదం లభించలేదని పేర్కొంటూ... "సర్దార్ పటేల్ గారికి 28 ఓట్లు వచ్చాయి, నెహ్రూకు కేవలం 2 ఓట్లు మాత్రమే వచ్చాయి. అయినప్పటికీ నెహ్రూ ప్రధానమంత్రి అయ్యారు. ఇదే తొలి 'ఓట్ చోరీ'" అని వ్యాఖ్యానించారు.నేడు "ఓట్ చోరీ" గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ, SIR విషయంలో కూడా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. SIR అనేది కేవలం ఓటర్ల జాబితాలోని డూప్లికేట్, బోగస్, అర్హతలేని పేర్లను తొలగించి జాబితాను శుద్ధి చేసే ప్రక్రియ మాత్రమేనని స్పష్టం చేశారు.రోహింగ్యాలు, బంగ్లాదేశీయులు ఓటర్ల జాబితాలో కొనసాగాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ కోరుకుంటున్నాయా అని ఆయన ప్రశ్నించారు. "ప్రజాస్వామ్య పవిత్రతను కాపాడటానికే SIR ప్రక్రియ. అయితే ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోంది" అని అన్నారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు మధ్యాహ్నం 1:15 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నప్పటికీ, మధ్యాహ్నం 2 గంటలకు జరగాల్సిన NEET పరీక్ష పూర్తిగా ప్రారంభమయ్యే వరకు.. అన్ని విషయాలను పర్యవేక్షించారని, విమానాశ్రయాన్ని విడిచిపెట్టకుండా అక్కడే వేచి ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష ప్రారంభమైన తర్వాతే ఆయన బయలుదేరారని చెప్పారు.మరోవైపు, బెంగళూరులో కాంగ్రెస్ నిర్వహించిన కార్యక్రమం కారణంగా పరీక్ష కేంద్రాలకు వెళ్లే మార్గాలు మూసుకుపోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు."బాధ్యతాయుతంగా వ్యవహరించే బీజేపీకి, విధ్వంసకర రాజకీయాలు చేసే కాంగ్రెస్ కు మధ్య ఉన్న తేడా ఇదే" అని శ్రీ రామచందర్ రావు గారు పేర్కొన్నారు.మోదీ ప్రభుత్వ 12 సంవత్సరాల పాలన గురించి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా పేదల ఖాతాల్లోకే చేరుతున్నాయని చెప్పారు.అలాగే, మోదీ గారు 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలను అందిస్తున్నారని, 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చారని అన్నారు."భారతదేశం నేడు ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద మరియు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. ప్రపంచంలోనే నంబర్-1 ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే రోజు ఎంతో దూరంలో లేదని" శ్రీ రాంచందర్ రావు గారు అన్నారు.అంతర్జాతీయ వేదికపై భారత్ ఎదుగుదల గురించి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశ ప్రతిష్ఠ గణనీయంగా పెరిగిందని తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ.. యోగా భారత నాగరికత ప్రపంచానికి అందించిన అమూల్యమైన కానుక అని అన్నారు. యోగాను ప్రపంచ వేదికపైకి తీసుకెళ్లి, జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తింపు పొందేలా చేసిన ఘనత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికే దక్కుతుందని తెలిపారు.గతంలో ఉగ్రదాడులకు భారత్ నుంచి తగిన స్థాయిలో ప్రతిస్పందన ఉండేది కాదని, కానీ మోదీ గారి నాయకత్వంలో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని అన్నారు."ఈ చట్టం ద్వారా పార్లమెంట్, శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక అడుగు వేసిందని తెలిపారు.అయితే ఈ కీలక నిర్ణయాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యతిరేకించాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుని సంబరాలు జరుపుకున్న చరిత్ర వారికి ఉందన్నారు.అలాగే డీలిమిటేషన్ అంశంపై కాంగ్రెస్ ఉత్తర-దక్షిణ విభజన వంటి ప్రమాదకర కథనాలను సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాల్లో మోదీ ప్రభుత్వం తెలంగాణకు రూ.13 లక్షల కోట్లకు పైగా నిధులు అందించిందని తెలిపారు. రాష్ట్రాలకు పన్నుల వాటాను 32 శాతం నుంచి 42 శాతానికి పెంచి సమాఖ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసిందని పేర్కొన్నారు.జాతీయ రహదారులు,రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, కోచ్ ఫ్యాక్టరీ, రహదారులు, రానున్న హైస్పీడ్ రైలు ప్రాజెక్టులు వంటి అనేక రంగాల్లో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం భారీ మద్దతు ఇచ్చిందని పేర్కొన్నారు."తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోంది మోదీ ప్రభుత్వం మాత్రమేనని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయని ఆయన విమర్శించారు."తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ.. అది పూర్తిగా "కమీషన్ సర్కార్"గా మారిపోయిందని శ్రీ రాంచందర్ రావు గారు వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కేంద్ర మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి గారిని అపాయింట్ మెంట్ కోరుతూ లేఖ రాయడాన్ని ప్రస్తావిస్తూ.. 71 సార్లు ఢిల్లీ వెళ్లి అనేక మంది కేంద్ర మంత్రులను కలిసిన ముఖ్యమంత్రి, ఇంతకాలం కిషన్ రెడ్డి గారిని కలవడానికి ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు.నారాయణపేట మున్సిపల్ కౌన్సిల్ లో బీజేపీ ప్రతినిధిని గెలిపించిన ప్రజలకు శ్రీ రాంచందర్ రావు గారు అభినందనలు తెలిపారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు పాలించే అవకాశం ఇచ్చి వాటి వైఫల్యాలను తెలంగాణ ప్రజలు ప్రత్యక్షంగా చూశారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల సాధన కోసం ఇప్పుడు బీజేపీకి ఘనమైన మెజారిటీ ఇవ్వాలని పిలుపునిచ్చారు.భారతదేశం కాంగ్రెస్-ముక్త్ భారత్ వైపు వేగంగా పయనిస్తోందని, అదే విధంగా తెలంగాణ కూడా త్వరలో కాంగ్రెస్-ముక్త్ తెలంగాణగా మారుతుందని శ్రీ రాంచందర్ రావు గారు పేర్కొన్నారు.

## ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళులు

- 15వ వర్ధంతి సందర్భంగా జడ్చర్లలో స్మారక కార్యక్రమం



జడ్చర్ల, జూన్ 21 (ప్రజా జ్యోతి ) ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని జడ్చర్లలోని బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఆచార్య జయశంకర్ కు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిగా ఆయనను కొనియాడారు. తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన జయశంకర్ సార్ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలపై జరుగుతున్న అన్యాయాలను గణాంకాలతో సహా వివరించి, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మార్చిన మహనీయుడిగా గుర్తు చేశారు. జయశంకర్ నిరాడంబర జీవనం, తెలంగాణ పట్ల ఆయనకున్న అంకిత భావం నేటి తరాలకు ఆదర్శమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ ఆయన కలలు కన్న సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి, విద్యా పురోగతి వంటి లక్ష్యాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. తెలంగాణ యువత జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిస్తూ, తెలంగాణ చరిత్రలో ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.కార్యక్రమంలో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గౌడుగు నర్సిములు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్, జిల్లా నాయకులు మాచారం శ్రీనివాస్, సామాజికవేత్త గోనెల రాధాకృష్ణ, ఎంఆర్పీఎస్ నాయకుడు బీంరాజ్ శివశంకర్, కార్మిక విభాగం మండల అధ్యక్షులు ఆకుల చంద్రమౌళి, ధనుష్, మేడిపూరి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరతపై కోడూరు వద్ద బీఆర్ఎస్ నిరసన

- రైతులకు డీఏపీ, యూరియా వెంటనే అందుబాటులోకి తేవాలని డిమాండ్



**మహబూబ్‌నగర్, జూన్ 21 ( ప్రజాజ్యోతి బ్యూరో )** మహబూబ్‌నగర్ మండలం కోడూరు వద్ద ఎరువుల కొరత, రైతు సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. రైతు ప్రగతికి కేసీఆర్ నాయకత్వంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, పదేళ్ల పాలనలో రైతుల కోసం రూ.5 లక్షల కోట్లకు పైగా వ్యయం చేసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రైతులను అత్యంత బాగా ఆదుకున్న నాయకుడు దేశంలోనే మరొకరు లేరని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ, "చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని 15 రోజుల క్రితం ప్రకటించారు. ఇప్పుడు పరిస్థితి ఏమైందో చెప్పాలి" అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఎంత కొనుగోలు చేస్తే అంతే కొంటామని చెప్పడం సరికాదని విమర్శించారు. కరోనా సంక్షోభ సమయంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేసిందని, వరి, జొన్న, మక్క తదితర పంటలను రైతుల నుంచి సేకరించిందని గుర్తు చేశారు. గతంలో యూరియా కొరత సమస్య ఉండేది కాదని, ఒక్క ఫోన్ చేస్తే ఎరువులు రైతుల పొలం వద్దకే చేరేవని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం యాప్ విధానాన్ని తీసుకువచ్చి రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. షాపుల్లోనే యూరియా అందుబాటులో లేకపోతే యాప్ ద్వారా ఎలా లభిస్తుందని ప్రశ్నించారు. వరి సాగుకు రైతులు సిద్ధమవుతున్న సమయంలో డీఏపీ కొరత ఉందని, ఇతర పంటలు సాగు చేస్తున్న రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. సకాలంలో ఎరువులు అందక పంటల ఎదుగుదల దెబ్బతింటోందని, రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు డీఏపీ, యూరియా ఎరువులను తక్షణమే అందుబాటులో ఉంచడంతో పాటు రైతు భీమా, రైతు భరోసా పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ సుధ, పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజగోపాల్ యాదవ్, రాఘవేందర్, అల్లావుద్దీన్, చెన్నయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధాల నుంచి అక్షరాల దారి

- పదవ తరగతి సప్లిమెంటరీలో 384 మార్కులతో మాజీ మావోయిస్టు ఎత్తం చిట్టెమ్మ అలియాస్ విజయ ప్రతిభ..



**వీపనగండ్ల, ప్రజాజ్యోతి:** ఒకప్పుడు అడవుల్లో తిరుగుతూ మావోయిస్టు ఉద్యమంలో పాల్గొన్న మహిళ, నేడు విద్య ద్వారా తన జీవితానికి కొత్త దిశను చూపిస్తూ ఆదర్శంగా నిలిచారు. ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టు విజయ అలియాస్ ఎత్తం చిట్టెమ్మ ఇటీవల ప్రకటించిన పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల్లో 384 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. విజయ చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి కలిగి ఉన్నప్పటికీ, కుటుంబ పరిస్థితులు, సామాజిక పరిస్థితులు మరియు అనివార్య కారణాల వల్ల ఆమె విద్యాభ్యాసం మధ్యలోనే నిలిచిపోయింది. అనంతరం జీవితంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో అడవి బాట పట్టి మావోయిస్టు ఉద్యమంలో చేరారు. కొన్నేళ్ల పాటు ఆ మార్గంలో కొనసాగిన ఆమె, తరువాత ప్రభుత్వ పునరావాస విధానాల పట్ల ఆకర్షితురాలై ఆయుధాలను వీడి సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చారు. జనజీవన స్రవంతిలో కలిసిన అనంతరం విద్య ద్వారానే జీవితంలో పురోగతి సాధించవచ్చని భావించిన విజయ మళ్లీ చదువుపై దృష్టి సారించారు. ఎంతో కష్టపడి, పట్టుదలతో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమై సప్లిమెంటరీ పరీక్షలు రాశారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో 384 మార్కులు సాధించి మంచి ఫలితాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ, "విద్య మనిషి జీవితాన్ని మార్చగల గొప్ప ఆయుధం. గతాన్ని పక్కనబెట్టి భవిష్యత్తును నిర్మించుకోవాలనే సంకల్పంతో మళ్లీ చదువు ప్రారంభించాను. నా వంటి వారు కూడా విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని నిరూపించాలనుకుంటున్నాను" అని తెలిపారు. విజయ సాధించిన ఫలితంపై స్థానిక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జీవితంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని అందుకోవచ్చని ఆమె నిరూపించారని కొనియాడారు. మాజీ మావోయిస్టుగా ఉన్న స్థితి నుంచి విద్యార్థినిగా మారి చదువులో రాణించడం యువతకు, ముఖ్యంగా చదువు మధ్యలో నిలిపివేసిన వారికి స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. విజయ విజయం పునరావాసం పొందిన మాజీ మావోయిస్టులకు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆశాజ్యోతి వంటిదని పలువురు పేర్కొన్నారు. విద్యతో కొత్త జీవితాన్ని నిర్మించుకోవాలనే ఆమె సంకల్పం మరెందరికో మార్గదర్శకంగా నిలవనుంది అలాగే తన కూతురు నేను ఒకేసారి వాసు కావడంతో విద్యాశాఖ. పోలీస్ అధికారులు సన్నిహితుల నుంచి ప్రశంసలు వెళ్ళు వేత్తడంతో సంతోషంగా ఉందని అన్నారు.

## పాఠశాలల ఆహార పదార్థాల సరఫరాకు షార్ట్ టెండర్ల ఆహ్వానం

- డీఈఓ ఏ.రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ : జూన్ 21 (ప్రజాజ్యోతి )** నాగర్‌కర్నూల్ జిల్లా సమగ్ర శిక్ష పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు యూఆర్ఎస్,మోడల్ స్కూళ్లకు 2026–27 విద్యా సంవత్సరానికి అవసరమైన ఆహార పదార్థాల సరఫరా కోసం షార్ట్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి,ఎక్స్అఫీషియో జిల్లా ప్రాజెక్టు అధికారి రమేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని 20 కేజీబీవీలు,ఒక యూఆర్ఎస్,రెండు మోడల్ స్కూళ్లకు కూరగాయలు, పండ్లు, మటన్, చికెన్ సరఫరా చేయుటకు ఆసక్తి గల టెండరుదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరుతున్నట్లు తెలిపారు. టెండరుదారులు నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన వారై ఉండి,స్థానికంగా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండాలని,కనీసం మూడు సంవత్సరాల అనుభవం ఉండాలని,గత మూడు సంవత్సరాల ఆదాయపు పన్ను (ఇన్‌కమ్ ట్యాక్స్) మరియు జీఎస్టీ నమోదుపత్రాలు సమర్పించాలని టెండర్ ఫారాలు ఈ నెల 22 నుంచి అందుబాటులో ఉండగా జూన్ 25 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని టెండర్లను జూన్ 27 ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో తెరవనున్నట్లు వెల్లడించారు. కూరగాయలు, పండ్లు, మటన్, చికెన్ సరఫరాకు రూ.2,000 చొప్పున టెండర్ ఫీజు,రూ.40,000 చొప్పున ఈఎండీ చెల్లించాల్సి ఉంటుంది. టెండర్ ఫారాలు జిల్లా కలెక్టర్ మరియు సమగ్ర శిక్ష చైర్మన్ నాగర్‌కర్నూల్ పేరుపై పొందవచ్చన్నారు.అర్హత కలిగిన సరఫరాదారులు నిర్దేశిత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ సూచించారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..!

- అంగన్వాడీ టీచర్ డోకూరు కవిత

**నాగర్ కర్నూల్ జూన్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ అచ్చంపేట పట్టణ కేంద్రంలో అంతర్జాతీయ 12వ జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మన్ననూర్ డాక్టర్స్ వివిధ శాఖలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారు లు యోగ దినోత్సవం సందర్భంగా యోగా ఆసనాలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ డోకూరు కవిత యోగాసనాలు వేయించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా యోగ యొక్క ప్రాశస్త్యాన్ని క్లుప్తంగా వివరించడం జరిగింది. యోగ ఆసనాలు వల్ల అనేక జబ్బులను నివారించవచ్చని అదే క్రమంలో ఏకాగ్రతతో పాటు మంచి అలవాట్లు ఏర్పడతాయని ఆమె స్పష్టం చేశారు. తదనంతరం ఈగ దినోత్సవం సందర్భంగా నీటిపై యోగాసనాలు వేసి అబ్బురపరిచింది. యోగ దినోత్సవ వేడుకల్లో డాక్టర్స్ సీనియర్ సిటిజన్స్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్లూరు గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం



**కొల్లాపూర్ జూన్ 21 ప్రజాజ్యోతి:** ఎల్లూరు గ్రామ యువకులు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని గ్రామ సర్పంచ్ కార్యదర్శి గారికి లిఖితపూర్వకంగా వినతిపత్రం గ్రామ ప్రజలు యువకులు సమర్పించారు. అనంతరం 31-01-2026.న గ్రామపంచాయతీకి సమర్పించగా ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత బాధాకరం. గ్రామంలో ఇతర పనులకు, కాంపౌండ్ గోడల నిర్మాణాలకు స్థలాలు కేటాయించడానికి గ్రామ పెద్దలు ముందుంటారు. కానీ దేశం గౌరవాన్ని నిలబెట్టిన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కోసం మాత్రం స్థలం కేటాయించడంలో ఈ నిర్లక్ష్యం ఎందుకు? యువత ఇచ్చిన వినతిపత్రాలను పట్టించుకోకపోవడం, ప్రజల మనోభావాలను గౌరవించకపోవడమే. ఛత్రపతి శివాజీ మహారాజ్ పేరు వినగానే గర్వపడే ప్రజలు ఉన్న ఈ గ్రామంలో ఆయన విగ్రహం కోసం స్థలం కేటాయించడంలో జరుగుతున్న జాప్యానికి బాధ్యులు సమాధానం చెప్పాలి.ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు మేల్కొని వెంటనే స్థలం కేటాయించి, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని ఎల్లూరు గ్రామ యువత మరియు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ సేవలు చిరస్మరణీయం

- భారాస ఆధ్వర్యంలో ఘనంగా జయశంకర్ వర్ధంతి వేడుకలు



**వనపర్తి, జూన్ 21 (ప్రజాజ్యోతి ):** రాజకీయ పార్టీలకతీతంగా ఉద్యమకారులు, యువకులు, విద్యార్థులను ఏకం చేయడంలో జయశంకర్ కీలక పాత్ర పోషించారని ఆయన సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని వనపర్తిలో భారాస ఆధ్వర్యంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన నివాసంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, 1952 నుంచే ఆంధ్రప్రదేశ్ ఏర్పాటును వ్యతిరేకించిన జయశంకర్ తెలంగాణ ప్రాంతంపై జరుగుతున్న వివక్ష, నీటి దోపిడి, నిధుల కొరత వంటి అంశాలను తన రచనలు, ఉపన్యాసాల ద్వారా ప్రజలకు, మేధావులకు వివరించారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే పలు పరిశోధనాత్మక గ్రంథాలు, కరపత్రాలు రచించారని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా ఉద్యమకారులు, యువకులు, విద్యార్థులను ఏకం చేయడంలో జయశంకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావుతో కలిసి ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడడాన్ని చూడాలన్నదే ఆయన చివరి కోరికగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో పలుస రమేష్‌గౌడ్, వాకిటి శ్రీధర్, గంధం పరంజ్యోతి, మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, గులాం ఖాదర్ ఖాన్, నీల స్వామి, మురళి సాగర్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్, స్టార్ రహీం, జోయెబ్, ఎర్ర శ్రీను, ఆవుల రమేష్, వేణుగోపాల్ నాయుడు తదితర పార్టీ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.